# సమాజంలో స్త్రీ!



(రచయిత్రి)

రచన : ఎస్. భవాని రాజ్, బి.ఎ.

స్వజీ! గట్టిగా పిలిచాడు శ్రీకాంత్.

ఏమిటి? కాఫీ గ్లాసుతో బెడ్‌రూంలోకి అడుగుపెడుతూ అన్నాను.

వెయ్యి రూపాయలే ఇచ్చావేమిటి? మిగతా ఐదొందలు! ప్రశ్నార్థకంగా చూశాడు నా వైపు.

అమ్మ ఆరోగ్యం సరిగాలేదట! ఉదయం బ్యాంకు దగ్గర మా పెద్ద తమ్ముడు కలిశాడు! అప్పుకోసం తెలియనివాళ్ళ చుట్టూ తిరుగుతుంటే చూడలేక ఐదొందలు ఇంటికిచ్చి పంపాను.

ఎవర్ని...ఎవర్ని అడిగి పంపావు? నన్ను అడగాలన్న జ్ఞానంలేదా! కఠినంగా ప్రశ్నించాడు.

నా మనసు చివుక్కుమన్నది అతను ప్రశ్నించే విధానం చూసి.

భర్తను సంప్రదించాలనే విషయం నాకూ తెలుసు. కానీ అంత గడువు లేకుండా పోయింది.

ఎవర్ని అడిగి పంపావు అంటే పలకవేం? తిరిగి అదే ప్రశ్న!

మీ యింటికి ప్రతి నెలా డబ్బు పంపుతున్నారే ఒక్కసారైనా నాతో సంప్రదించి పంపారా!

నిన్ను...నిన్ను సంప్రదించేదేమిటి? నా సంపాదనా, నా యిష్టం.

మీకు మీ సంపాదనపైన ఎంత హక్కుందో, నాకూ నా సంపాదనపైన అంతే అధికారం వుంది అన్నాను.

అంతే క్షణంలో నా చెంప చెళ్ళుమంది. వెంటనే అతను విసురుగా వీధిలోకి వెళ్ళిపోయాడు.

అచేతనంగా అలాగే నిలబడిపొయ్యాను.

నేనూ అతనితో సమానంగా డిగ్రీ హోల్డర్‌ని!

నెలకు పదిహేనొందలు శ్రీకాంత్‌లా సంపాదిస్తున్నాను.

కానీ నా సంపాదనపైన నాకే అధికారంలేదు.

నా స్వంతంగా నేనే పని చెయ్యకూడదు.

సంవత్సరానికి ఒక్కసారి నా సంపాదనలో సగం అయినా నా యిష్టం వచ్చినట్లు ఖర్చుపెట్టుకొనే స్వేచ్ఛా, స్వాతంత్ర్యం నాకులేదు.

ఆర్థిక స్వాతంత్ర్యం వుండి కూడా నేనో బానిసనవుతున్నాను.

డబ్బు సంపాదించే యంత్రంలా నన్ను చూస్తున్నాడతను.

ఆ సంపాదనే లేకుంటే నా పరిస్థితి...ఊహించడానికే భయంగా వుంది ఇలాంటి వాడినుంచి నేను విడిపోతే? అనే ప్రశ్న ఉదయించింది నాలో!

అతనికేం నష్టం? రెండో పెళ్ళికి అయినా లక్షలు ఇస్తా మంటూ ముందుకు వస్తారు ఆడపిల్లల తండ్రులు. దేనికైనా ఈ దేశంలో కొరతేమోగానీ ఆడపిల్లల తండ్రులకు కొదవ ఏముంది?

కానీ నాకు మరలా పెళ్ళి అవుతుందా!

పెళ్ళి అయినా అతనూ ఇలాగే ప్రవర్తించడనే నమ్మకం

మీ కొరకు....

మేము

తయారిస్తున్న

SNH

శ్రీ నిత్యా బనియన్లు

• బనియన్లు
• జట్టీలు
• ఫేన్సీ కలర్ రకాలు

.............: తయారించువారు :.............

SRI NITHYA HOSIERIES
11-C, Ramaiah Colony,
TIRUPUR - 638 602.

Stockists :
G. K. Banians
Vastralatha, Vijayawada-520 001.

ఏమిటి? దేశంలోవుండే మగాళ్ళలో సగంమంది జీవితంమీద భార్యపైద నిర్దుష్టమైన అభిప్రాయాలు లేనివారే! వ్యక్తిత్వం అనే దానికి అర్థం తెలీని వాళ్లే!

"Between the idea and the reality falls the shadow." అని ఇలియట్ అన్నాడు. ఆదర్శానికి, వాస్తవానికి మధ్య నిరంతరం పడే నీడ నన్ను నిరాశపరుస్తుంది అని దాని అర్థం.

అది ఎంతో నిజం! కలల్లో నేను వూహించిన ఆదర్శ సంసారం, వాస్తవంలో నా సంసారంతో పోల్చుకుంటుంటే నా గుండెలు మండిపోతున్నాయి ఓ భారతీయ స్త్రీ సగటు జీవితంలా!

o o o

బూటుకాలితో విసురుగా తన్నాడు వాసు.

స్వాతి చేతిలోని పుస్తకం ఎగిరి క్రిందపడింది.

అందులోని పేజీలన్నీ చిందరవందరగా పడిపొయ్యాయి షాక్ తిన్నట్లుగా చూస్తుండిపోయింది స్వాతి భర్తవెపు సాహిత్యాభిలాష కల్గిన స్వాతి గుండెలమీద తగిలిన సమ్మెట పోటది! నీ కెన్నిసార్లు చెప్పాలి? నవలలు చదవొద్దని।

చదివితే వచ్చే నష్టమేమిటి? కోపంతో ఉక్రోషం పట్టలేక అన్నది స్వాతి.

నా కిష్టంలేదు...చదవడానికి వీలులేదు.

కానీ...నా కిష్టం!

ఆడదానికి ఇష్టమేమిటి?

స్త్రీలపట్ల అతనికున్న అభిప్రాయమది!

ఎంతటి క్రూరత్వం? ఎంతటి పైశాచికత్వం?

ఆడది నవలలు చదవకూడదు. నవలలు చదివితే ఆడది చెడిపోతుందట! నవలలో మంచివి, చెడ్డవి రెండూ వుండవచ్చు కానీ అన్నీ చెడ్డవే అనుకోవడం ఎంత ఘోరం?

చలం చెప్పిన స్త్రీ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు ఆడదానికి ఆలోచననిస్తాయి. తనను గురించి తెలుసుకొనే అవకాశాన్ని కల్గిస్తాయి.

అలాంటివాటిని చదివితే స్త్రీ చెడిపోతుందా!

భర్త ఉద్దేశ్యంలో స్త్రీ చెడిపోవటం అంటే భర్త మాట లక్ష్యపెట్టకుండా వుండటం.

భర్త అయినా, ఎవరయినా అన్యాయంగా ప్రవర్తిస్తూంటే అతితప్పు అనడం బరితెగించిన దానికి చిహ్నమా! తనకంటూ ఓ జీవితాన్ని, దానికొక విలువ సృష్టించుకోవడం నేరమా!

చలం రచనలు అనగానే ఆడది చెడిపోతుంది వాటిని చదివితే అనడం మామూలయింది చాలా మందికి ఆయన రచనల సారాంశం గూర్చి ఏమగాడయినా సరైన పంథాలో ఆలోచించగల్గుతున్నాడా! చలం చెడ్డవాడని ఎవరో అన్నారని భర్తా అదే మాట అనడం శోచనీయమైన విషయం... తెలిసీ తెలియక భర్త లాంటివారు చేసే పనులవలన ఎన్ని జీవితాలు నలిగిపోతున్నాయో ఎవరికి తెలుసు?

ఏది మంచి-చెడు కానిది! చెడూ అంటే ఏమిటి? మంచి కానిది! కానీ మంచికీ చెడుకీ మధ్య ఎంతో విలువైన జీవితం వుందని ఎవరికి తెలుసు? అది మనకు తెలియని ఎన్నో విషయాలు తెలియజేస్తుందని భర్తలాంటి వారికి ఎలా తెలుస్తుంది?

చలం వ్రాసిన పుస్తకాన్ని కాలితో తన్నవచ్చు. దానిని భార్యకు దూరం చేశారని సంతోషపడవచ్చు. కానీ ఆ రచనల సారాంశమును మనసునుండి తొలగించగల శక్తి ఎవరికుంది? నిట్టూరుస్తూ అనుకుంది స్వాతి.

ఇష్టమయిన పుస్తకాన్ని చదువుకొనే స్వేచ్ఛ స్వతంత్ర భారతదేశంలో పుట్టిన స్త్రీకి లేదు. ఎంత విచిత్రం!

రెండు కన్నీటిబొట్లు రాలి భూమిపై పడ్డాయి స్వాతి కంటి నుంచి. ఎందరో భూమాతను తమ కన్నీళ్ళతో తడిపారు. వాటిల్లో మరి రెండు బొట్లు చేరాయి. ఇంకెన్ని చేరుతాయో?

గాంధిజీ పుట్టిన దేశంలో ఓ అతివ గతి యిది!

O O o

సీతా! నేను ఆఫీసు పనిమీద విజయవాడ వెళ్తున్నాను. నాల్గురోజులు రాలేను అన్నాడు రమేష్.

మీరు లేకుండా ఒంటరిగా వుండాలంటే ఏదో గుబులుగా వుందండీ! దిగాలుగా అంది సీత.

ఒంటరిగా వద్దులే-పక్కింటి వెంకటేశంను తోడుగా పడుకోమన్నాను అన్నాడు రమేష్.

వాడు ఒట్టి వెధవ...వీధిలో వెళ్లే ప్రతి ఆడదాన్నీ తినేసేలా చూస్తాడు. వాడ్ని గడపలోకికూడా రానివ్వకూడదు. ఏహ్యంగా మొహం పెడుతూ అంది

ఎలాగో సర్దుకో! ఈ నాలుగురోజులు గొణుకుతున్నట్టుగా అన్నాడు.

ఏదో జరుగుతుందేమోననే భయంతో వెధవలను చేర



"కథాంజలి" జన్మదిన సంచికకు మా శుభాకాంక్షలు!

## కావలెను

చిరకాలముగా మేము తయారుచేస్తున్న ఆర్టు, సిల్కు జమకాళాలు, నూలు జమకాళాలు, కలర్ బెడ్‌షీట్స్ వగైరాలకు ఆర్డరు బుక్ చేయుటకు మంచి అనుభవస్తులైన వారి నుండి కమిషన్ పద్ధతిపైన దరఖాస్తులు కోరబడుచున్నాము.

—: వివరములకు :—

Phone : 2731 P. B. No. 61

**Kumareshan Textiles**

PALANI ANDAVAR KOIL ST., BHAVANI - 638 301.

దీస్తామా! కావాలంటే మా పుట్టింటికి వెళతాను.

సీతా! చెబితే అర్థం చేసుకోవేం? అతనితో సహకరిస్తే సరిపోతుందిగా!

అంటే...? అయోమయంగా అడిగింది.

చూడు సీతా! మా అన్నలందరికీ పిల్లలున్నారు. కానీ మనకి పిల్లలు లేరు. ఆ లోపం నాలోనే వుందని తెలుసు. లోకానికి మగాడినని నిరూపించుకోవాలి. మా వాళ్ళలో తలెత్తుకు తిరగాలి!

అందుకని...? తీవ్రంగా ప్రశ్నించింది

వెంకటేశంతో నాల్గురోజులు నువ్వు గడిపి తల్లివైతే!'

దిక్కుతోచని దానిలా అతనివైపే చూస్తూ వుండి సీత.

లోపం అతనిలో పెట్టుకొని తనని తాను కించపరచుకొంటూ అది బయట పడుతుందేమోననే భయంతో భార్యని వ్యభిచారానికి ప్రోత్సహించడం? ఎంతటి హేయమయిన దుస్థితి!

పిల్లలు లేనంతమాత్రాన ఎందుకు బాధ పడాలి?

దేశంలో ఎన్ని శరణాలయాలు లేవు తల్లిగా మారితే?

భార్యా భర్తలు పిల్లలపై అనంత మమకారాన్ని కలిగి వుంటే...

ఆ మమకారాన్ని పంచగలిగే ఔదార్యం పెంచుకొంటే- దేశంలో అనాథ పిల్లలకే కొరత వచ్చిందా?

పదిలంగా భార్యను కాపాడుకోవాల్సిన భర్తే అవినీతిని భార్యకు నేర్పాలని ప్రయత్నిస్తే—

వివాహానికి వున్న పవిత్రత ఎటు పోతుంది?

మెడలోని పసుపుతాడుకి విలువేముంది?

వెచ్చంగా కన్నీళ్ళు కారుతున్నాయి సీత కన్నులనుంచి.

నోరు తెరుచుకొని అలా చూస్తావెందుకు? నేను చెప్పినట్లు వినకపోతే రెండో పెళ్ళికయినా నేను సిద్ధమే! చెప్పాల్సింది చెప్పేసినట్టుగా వెళ్ళిపొయ్యాడు

పవిత్ర సీత పుట్టిన దేశంలో పవిత్రతను నిలుపుకోవడానికి ఓ యిల్లాలు పడుతున్న మానసిక సంఘర్షణకు చిహ్నమది!

O O O

వదినా! ఇలా మీ వంశం అంతమైపోవాల్సిందేనా!... ముక్కు చీదుతూ లేని బాధను ప్రకటించింది కామాక్షమ్మ.

ఏం చేసేది తల్లీ! కడుపు విప్పితే కాళ్ళమీద పడేటట్లు వుంది నా పరిస్థితి.

ఏదో కొడుకూ, కోడలు కాపురం చేసుకొని పండంటి వంశోద్ధారకుడిని యిస్తారనుకున్నాను. వరుసగా ఆడపిల్లలే పుట్టుకొస్తున్నారు. దేనికయినా పెట్టి పుట్టాలి! అంతా నా ఖర్మ! ఏం చేసేది? కన్నీళ్ళు పెట్టుకుంటూ బాధనంతా వెళ్ళగక్కింది అన్నపూర్ణమ్మ.

ఖర్మ అని సరి పెట్టాకొంటే ఎలా వదినా! వంశమంటే వంశమే! దాన్ని నిలపెట్టే మగ నలుసుకి వుండితీరాలి! నా నోటితో నేను అనకూడదు గానీ పెళ్ళికి ముందే తిరుగుళ్ళు అయినవాళ్ళకే ఆడపిల్లలు పుడతారట! హాయిగా విడాకులిచ్చి లక్షణమయిన మరో పిల్లను కోడలుగా చేసుకో!

TRADE MARK
Geneva
TIRUPUR 638602
Regd. No
A 29252/80

మీ సంతృప్తికి

• గార్డెన్ ఫైన్
• కూల్‌టెక్స్ ఫైన్
• బాయ్ బాయ్
• బ్రీఫ్
• ట్రంక్
• పాకెట్ టిప్‌టోప్ పాంటి

—: తయారించువారు :—

Phone : 22891

GENEVA KNITTERS, 15-C, Stans Road, 1st Street, TIRUPUR-638 602

వంటింట్లోనుంచి ఆ మాటలు విన్న దీప్తికళ్ళలో నీరు నిండుకున్నాయి. ఎంత పచ్చిగా మాట్లాడుతుంది ఆవిడ? మిడిమిడి జ్ఞానంతో సంసారంలో కలతలు రేపడం ఎంతటి వికృతి ప్రవృత్తి? ఆడపిల్లలు తను కావాలని కంటున్నదా? పుట్టబోయే బిడ్డ మగా-ఆడా అనేది పురుష బీజకణాలలోని తేడా వల్లే జరుగుతుందనేది ఎంత మందికి తెలుసు? దానికి స్త్రీని నిందించడం న్యాయమా? విచిత్రాలలో మరో విచిత్రమేమిటంటే స్త్రీని నిందించేది ఎక్కువగా స్త్రీలే కావడం!

కామాక్షమ్మను ఒకప్పుడు మగబిడ్డ కనలేదు అని వదిలేశాడు ఆమె భర్త. ఆనాడు ఆమె ఆ స్థితికి ఏడ్చింది; అందర్నీ నిందించింది. ఈనాడు అదే స్థితిలో ఓ ఆడది వుంటే సమర్థించాల్సింది పోయి తన జీవితాన్ని మరచి నిందలు మోపుతున్నది. ఇలాంటివారిని ఏమనాలి? ఏ పేరుతో పిలవాలి?

ఆడపిల్ల గుండెలమీద కుంపటి అని భావించే ఈ సమాజంలో అప్పుచేసి అత్తగారింటికి పంపగలిగారు. కానీ వదిలించలేక పోయారు దీప్తి తల్లిదండ్రులు. అత్త, భర్తల సాధింపుల మధ్య యిలా ఎంతకాలం? ప్రశ్నించింది దీప్తి మనసు.

ఎంత కాలం ఏమిటి? బ్రతికినంత కాలం జవాబు కూడా చెప్పింది మనసు.

చదువు లేదు, ఆర్థిక స్వాతంత్ర్యం లేదు. మరి స్వతంత్రంగా బ్రతకడం సాధ్యమా? పరిష్కారం దొరకని ప్రశ్నలతో పలవరించి పోతూంది దీప్తి అంతరంగం!

O O O

రేఖా! నేను చెప్పే విషయం నీకు బాధకల్గించవచ్చు. కానీ చెప్పక తప్పడంలేదు.

ఆకాశంకేసి చూస్తూ అన్నాడు చైతన్య.

అతని ముఖం గంభీరంగా వుంది.

ఏమిటో చెప్పండీ లేనినవ్వును తెచ్చుకొంటూ ప్రశ్నించింది రేఖ.

నీ నుంచి నాకు...నాకు విడాకులుకావాలి.

పాలిపోయిన ముఖంతో చేతనావస్థకి అచేతనావస్థకి మధ్య దిగ్భ్రాంతితో చూస్తూంది భర్తవైపు.

విడాకులు...నీ నుంచి విడాకులు రేఖచెవులలో ఆ మాటలు మారు మ్రోగిపోతున్నాయి. వేలవేల శతఘ్నులు

With the best compliments from :

**Bharath Textiles**

—: Manufacturers of :—

ART SILK CARPETS, COTTON CARPETS & FAST COLOUR BEDSHEETS

P. B. No. 19, Behind Royal Theatre.

BHAVANI - 638 301.

Phone : 2581, 3373

మా ఫ్యాక్టరీలో తయారైన జంకాణాలు మరియు బెడ్‌షీట్లు చాలా ప్రసిద్ధమయినది.

వాడిన ప్రతివారూ పదే పదే ఆర్డరిస్తున్నారు

మా ప్రతినిధిగా వుండేవాళ్ళు మంచి లాభము పొందుతున్నారు.

ఏజెంట్లు లేని ఊళ్ళలో ఏజెంట్లు కావలెను.

(ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే)

హృదయంలో ప్రేలుతున్నట్లు పిలవసాగింది.

విడాకులా...ఎందుకు? దిక్కు తోచనిదానిలా ప్రశ్నించింది!

నేను మా ఆఫీసులో పనిచేసే సుమతిని పెళ్ళిచేసుకోవాలను కొంటున్నాను.

ఆమెను నేను ప్రేమిస్తున్నాను ఎంతో మృదువుగా అన్నాడు.

పదేళ్ళ కొడుకున్న అతను ఈవయసులో ప్రేమలో పడ్డాడు ఎందుకో నవ్వు వచ్చింది రేఖకు.

నవ్వుతా వెందుకు? చిరాకుగా చూశాడు ఆమె వైపు

చైతన్య నాలో ఏలోపం వుందని విడాకులు కోరుతున్నారు. ఎటో చూస్తూ ప్రశ్నించింది.

రేఖా! ఇరవై సంవత్సరాల వయసప్పుడు మేనరికం పేరుతో నిన్ను నాకిచ్చి పెళ్ళిచేశారు. ఆవయస్సులో పెళ్ళి పట్ల నాకే అభిప్రాయం లేదు. ఇన్నేళ్ళ మన సంసారంలో నా పనులన్నీ ఓ బాధ్యతగా చేశావు. నేనూ భార్యా పిల్లల్ని పోషించడం నా కర్తవ్యంగా భావించాను. ప్రేమంటే తెలీకనే నేను ఇన్ని రోజులు పెరిగాను. ఆ ప్రేమను తొలిసారిగా సుమతి నాకు పంచింది. ఆ ప్రేమకు దూరంకాలేను నేను.


ఆశ్చర్యంగా చైతన్య వైపు చూసింది రేఖ. అతనిలో ఇన్ని రోజులు దాగివున్న మరో చైతన్య ఈ రోజే వెలుపలికి వచ్చాడేమో అనిపించింది ఆమెకు.

చైతన్య చెప్పింది నిజమే! భర్తను గౌరవించాలి? ఆతనికి లొంగి వుండాలి. తన్నినా, కొట్టినా భర్తే దైవం అని పెద్దలు చెప్పారేకానీ వాళ్ళ పెంపకంలో ప్రేమ అనే పదాన్ని యెప్పుడు వినిపించలేరు. ఆ ప్రేమ విలువ యీనాటికి తెలుసుకొన్న చైతన్య ఆ ప్రేమకు దగ్గరవ్వాలను కొన్నాడు.

అదే ఈ వయసులో!

ఇది ప్రేమా వ్యామోహమా!

దీనిని వ్యామోహం అని యెలా అనుకోగలం. భర్త చనిపోయిన సుమతి చైతన్య దగ్గరైనారంటే అది వ్యామోహంకాదు! కొద్ది క్షణాలలో తీసుకొన్న నిర్ణయంకాదు. వాళ్ళ నిర్ణయం సరియైనదే! మరి మధ్యలో తన స్థితేమిటి?




తనకు తానే ప్రశ్నించుకొంది.

చైతన్య లాగా రెండో పెళ్ళి చేసుకోవాలా!

చేసుకొంటే ఈ సమాజంలో ఎన్ని సమస్యలో!

మగాడికి ఎన్ని పెళ్ళిళ్ళు అయినా అంగీకరించే మన సమాజంలో ఆడదానికి రెండోపెళ్ళి అనే మాటే తెలియకుండా తయారుచేశారు.

నీతి నియమాలు ఆడదానికేకానీ మగాడికి అవసంలేదంటుంది ఈ సమాజం!

ఎవర్ని అని ఏం లాభం?

బాహ్య సౌందర్యాన్ని చూసి పెళ్ళిచేసుకొనే పెళ్ళిళ్ళు. ఎదిగీఎదగని వయసులో చేసే పెళ్ళిళ్ళు. మేనరికం తప్పక చేసుకోవాలి అని ఇంట్లో వత్తిడి. యివన్నీ పిల్లల మనసులను చంపుతున్నాయి. పెద్దవాళ్ళకోసం చేసుకొనే పెళ్ళి ఇలాగే వుంటుంది. పెళ్ళికిముందు ఒకరి అభిప్రాయాలను మరొకరికి తెలియచేసుకొని వాతావరణాన్ని పెద్దలు కాబోయే జంటలకు కల్గించాలి! లేకుంటే ఈ కాలంలో వివాహం అనేది విడాకులవరకు వెళుతుంది. దీనికి చైతన్యను నిందించి లాభంలేదు. పెద్దలు సృష్టించిన నీతినియమాలు దాని విలువలు ఈ సమస్యలను సృష్టించాయి. ఆ ఎల్లలను దాటి వెళ్ళిన చైతన్యను తప్పుపట్టలేం! అందుకే అన్నారు ప్రేమకు వయసుతో నిమిత్తంలేదని తొలిసారిగా తెలుసుకొన్నది రేఖ. స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం అత్యంత అవసరమని.

O O O

అర్ధరాత్రి స్వేచ్ఛావాయువులు పీల్చిన స్వతంత్ర భారతి నడిబొడ్డున స్వరాజ్య లక్ష్మి పరుగెత్తుతున్నది.

తన ప్రాణరక్షణ కోసంకాదు.

ప్రాణాంతకన్నా మిన్నగా భావించే మానరక్షణకోసం!

పరుగు...పరుగు ఒకే పరుగు!

ఆయాసంతో ఎగిసిపడుతున్న గుండెలు, తడబడుతున్న అడుగులు చేతిలో పసిగుడ్డు అరుపులు!

నిశీధి నీడలో ఓ ఆడదాని ఆక్రందన అరణ్యరోదనే అయింది.

భర్త కనులముందే కామంతో కళ్లు కప్పిన దుండగలు పశువుల్లా ప్రవర్తిస్తుంటే!

ఎందరో అబలల కన్నీటిని రుచిచూచిన ఆ కాళరాత్రి కనికరించలేదు. యెదురు చూడని క్షణంలో యెదకోరని అనుభవం అది.

ఆ మరుసటిరోజు నీకు నాకు ఏ సంబంధంలేదు. బయటకు నడువు కఠినంగా హెచ్చరిస్తూ మెడపట్టి వీదిలోకి నెట్టాడు స్వరాజ్యలక్ష్మి భర్త రామారావు.

పేలవమైన నవ్వు ఒకటి నవ్వింది లక్ష్మి!

నిన్నటి సాయంత్రంవరకూ లక్ష్మిని ఓ దేవతలా, పతివ్రతలా చూసిన రామారావు ఈ క్షణాన పతితవు నువ్వు అని నిందిస్తున్నాడు. తన భార్య అన్యాయానికి గురైతే ఓదార్చవలసిన భర్త ఆ గాయాన్ని మాన్పవలసినవాడు భార్యను బిడ్డలతో సహా నిర్దాక్షిణ్యంగా వీధిలోకి నెట్టాడు. వేదమంత్రాలమధ్య జరిగిన వివాహాన్ని క్షణంలో తెంపేస్తున్నాడు ఇంత తేలికే వివాహ బంధాన్ని తెంపుకోవడం జరిగిన దారుణంలో భార్య ప్రమేయం ఏముంది? అని రామారావు ఆలోచించడంలేదు. నువ్వు చెడినదానివి అనిమాత్రం హేళన చేస్తున్నాడు. రక్షించాల్సిన ఆయనే ఏమీ చేయలేక నిస్సహాయంగా చూస్తుండిపొయ్యాడు. ఒక్కడినైనా ఎదుర్కొనే శక్తి అతనికి లేకపోయింది. మరి నల్గురు ఒక్కసారిగా చుట్టుముట్టితే యెవడైనా ఏమిచేయగలడు? కనీసం ఆ ఆలోచనకూడా లేదు అతనికి.

అతని నిర్ణయమే సరియైనది అంటున్నారు జనాలు!

అదే మగతనమట!

తప్పు చేసినవారు తప్పుకొన్నారు. చేయని నేరానికి చెరపలేని ముద్రవేసి తప్పుకొంటున్నాడు భర్తయైన రామారావు. జరుగుతున్నది అన్యాయమని తెలిసినా ఆ విషయాన్ని బహిర్గతం చెయ్యనంటున్నది సమాజం!

చెదిరిన కలలతో, చెరపలేని గతంతో ముందుకు సాగిపోతున్నది స్వరాజ్యలక్ష్మి చేతిలో పసిపాపతో.

ఐదవ తరగతి చదువు తప్ప ఆర్థికంగా ఏ అండాలేని స్వరాజ్యలక్ష్మి అన్యాయానికి గురిఅయితే ఆదరించే మనిషి లేక వీధిన పడింది. తినడానికి పట్టెడు మెతుకులులేవు. పాపను బ్రతికించను గుక్కెడు పాలులేవు. అన్యాయాన్ని ప్రతిఘటించే మనిషిలేడు! పవిత్రంగా బ్రతకను అవకాశమూ లేదు. రేపటి పసిబిడ్డ భవిష్యత్తును తీర్చిదిద్దడం కోసం ఆ స్త్రీమూర్తి కదిలింది తన మానానికి వెలకట్టుకుంటూ.

O O O

ఇలా చూసుకొంటూ వెళ్తే ప్రతి స్త్రీ వెనుక ఓ సమస్య వుంటూనే వుంటుంది. ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు నివసిస్తారని అంటారు. ఇప్పుడు పూజల మాట యెలావున్నా వేదంపులకేం కొరతలేదు. ప్రతిస్త్రీ యెంతో కొంత స్వేచ్ఛను, జీవితానికి ఓ విలువను ఏర్పరచుకోవాలని వాంచిస్తుంది. అయితే స్వేచ్ఛ అనేది సగటు స్త్రీకి సులభంగా లభించదు. పోరాడి గెలుచుకోవాలి. ఆ శక్తే స్త్రీలలో లోపించింది. స్త్రీ పురుషులు సమానం అని ఎన్ని శాసనాలు చేసినా మనుషుల తీరులో ఏ మార్పులేదు. స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు ఒక్క మగవారికే కాదు అందరికీ అవసరమే! నీతినియమాలు మగాడికే వర్తిస్తాయి. భార్యను ఓ మనిషిగా ప్రతిభర్తా గుర్తించగలిగితే సమస్య అనేదే వుండదేమో! మనుషుల ఆలోచనా పరిధిలో మౌలికమార్పు రానిదే ఏ శాసనాలు ఆడదానికి రక్షణ నివ్వలేవు. సమానత్వాన్ని ఆచరణలో చూపలేవు. స్త్రీలుకూడా తమ సమస్యల నుంచి ఏదోవిధంగా బయటపడాలని ప్రయత్నిస్తారే తప్ప మరోస్త్రీ ఆదేసమస్యతో సతమతమవుతుంటే పట్టించుకోరు. ఆ సమస్య గురించి ఆలోచించరు. అందుకే ముందు ఆలోచననిచ్చే చదువు స్త్రీలకు చాలా అవసరం. పదిమంది చదువుకొన్న స్త్రీలు కలసి ముందడుగు వేస్తే మరో పదిమందికి వెలుగునివ్వవచ్చు. ఆ వెలుగునిచ్చేదే చదువు. దానిని అందుకోను అందరూ కదలాలి!